# <u>ఇరాన్ రాష్ట్రపతి డా. హాసన్ రౌహాని పదవి కాల ప్రారంభ ఉత్సవ వేడుకలలో భారత్ ప్రతినిధిగా హాజరయిన రోడ్డు రవాణా, హైవే మరియు షిప్పింగ్ మంత్రి</u>

ఆగష్టు 06, 2017

ఆగష్టు 5, 2017 న రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రాష్ట్రపతి గా HE డా. హాసన్ రౌహాని గారి రెండవ సారి పదవి కాల ప్రారంభ వేడుకలలో  భారత్ తరఫున రోడ్డు రవాణా, హైవే మరియు షిప్పింగ్ మంత్రి శ్రీ నితిన్ గడ్కారీ హాజరయ్యారు.

5-6 ఆగష్టు 2017 న జరిగిన తన రెండు-రోజుల పర్యటనలో, శ్రీ గడ్కారీ రాష్ట్రపతి రౌహాని తో ముఖాముఖీ జరిపారు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ Mr ఏషాక్ జహాంగీరి ను మర్యాద పూర్వకంగా కలిశారు మరియు ఇరాన్ రోడ్ల మరియు పట్టణాభివృద్ధి మంత్రి డా. అబ్బాస్ అఖౌంది తో విస్తృత అభిప్రాయాల మార్పిడి చేశారు.

భారత్ సందర్శించవలసిందిగా ఇరాన్ రాష్ట్రపతి రౌహాని ను  ఆహ్వానిస్తూ, వారి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది వారి కి అభినందనలను తెలుపుతూ వ్రాసిన లేఖను శ్రీ గడ్కారీ వారికి అందచేసారు.

సమావేశాలలో, ఇరు పక్షాలు గత సంవత్సరం ఇరాన్ కు ప్రధాన మంత్రి చేసిన పర్యటనలో తీసుకున్న నిర్ణయాల అమలు లో పురోగతిని, చఃబహార్ పోర్ట్ అభివృద్ధి లో పురోగతి తో సహా, సమీక్షించారు మరియు సానుకూలంగా అంచనా వేశారు.  ద్వైపాక్షిక మరియు ప్రాంతీయ వాణిజ్యానికి మరియు ఆర్ధిక అభివృద్ధికి దోహదపడే మరియు అన్నీ వైపులా భూమి తో చుట్టబడిన అఫ్ఘానిస్తాన్ కు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ల తో వ్యాపారానికి అవకాశం కల్పించగలిగే ఈ పోర్టును త్వరగా పూర్తి చేసి కార్యకలాపాలు ఆరంభించెలా చేయాలన్న   తమ నిబద్ధతను ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి.

న్యూ ఢిల్లీ

ఆగష్టు 06, 2017